**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.31.03.2018.**

## <u>సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో "144వ సెక్షన్" అమలు</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ నందు సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని స్టేట్‌గెస్ట్ హౌస్ రోడ్డు, రైతుబజారు రోడ్డు, గోపాల్ రెడ్డి రోడ్డు, నక్కలరోడ్డు మరియు డోర్నకల్ రోడ్డులలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా మరియు సజావుగా ట్రాఫిక్ నడవడానికి పోలీస్ కమీషనర్ మరియు మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో **45 రోజులపాటు అనగా ఈ రోజు నుండి ది.01.04.2018 నుండి ది.15.05.2018 వరకు** పైన తెలిపిన ప్రదేశాలలో ***<u>'144 (2)వ సెక్షన్'</u>*** విధించడం జరిగింది.

"144(2)వ సెక్షన్" అమలులో ఉన్న సమయంలో పైన తెలిపిన ప్రదేశాలల నుండి 250 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకుమించి ఎక్కువ మంది జనం గుమిగూడరాదు, కర్రలు మరియు రాళ్ళు వంటి వాటిని పట్టుకుని తిరగరాదు.

-- xx --